ఉమ్మడి అభ్యర్థి విజయానికి కృషి : జనసేన నేత కోత



విశాలాంధ్ర-పలాస : 2024 అసెంబ్లీ ఎన్నికల్లో పలాస నియోజకవర్గం టీడీపీ, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థిని గెలిపించేందుకు తనవంతు కృషి చేస్తానని పలాస కాశీబుగ్గ మున్సిపల్ మాజీ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు మున్సిపాలిటీ చైర్మన్‌గా వ్యవహరించిన తనకు అప్పటి ఎమ్మెల్యే గౌతు శివాజీ సహకారంతో అనేక రహదారులు నిర్మాణానికి కృషి చేశానని, మున్సిపాలిటీ అభివృద్ధికి సాధారణ నిధులతో ప్రజా సమస్యలను పరిష్కారించానని తెలిపారు. తన హయాంలో అప్పయ్యదొర మార్గ్, అన్నపూర్ణ థియేటరు మసీద్ వరకు రహదారి నిర్మాణానికి అంకురార్పణ చేశానని గుర్తు చేశారు. మూడేళ్ల క్రితం వైసీపీలో చేరిన తాను ఆ పార్టీ ప్రజావ్యతిరేక విధానాలు నచ్చక ఇటీవల జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో ఆ పార్టీలో చేరారననిల అన్నారు. టీడీపీ పలాస నియోజకవర్గ ఇన్‌చార్జ్ గౌతు శిరీషాఈ ఐదేళ్లల్లో పార్టీ బలోపేతానికి కృషి చేశారని, కార్యకర్తలను ముందుండి నడిపించారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో పూర్తిస్థాయిలో ఆమె విజయానికి సహకరిస్తానని పేర్కొన్నారు.

శవ రాజకీయాలు చేయడం మానుకోవాలి : ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

విశాలాంధ్ర-రణస్థలం : ఈసందర్భంగా ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ మాట్లాడుతూ లావేరు సాక్షి విలేకరి దాము ఆత్మహత్య ఘటన దురదృష్టం. వైస్సార్సీపీ పార్టీ కార్యకర్త గా ఆయన లేనిలోటు తీరనిదని అన్నారు. జర్నలిజం విలువలు పాటించే వ్యక్తుల్లో దాము ఒకడు అన్నారు. కొద్ది రోజులుగా అనారోగ్యం, మానసిక ఆందోళన తో చికిత్స పొందుతున్నాడని మిత్రులు కుటుంబ సభ్యులు ద్వారా తెలుస్తుందన్నారు. చికిత్స పొందుతూనే దురదృష్ట వశాత్తు మృతి చెందడం జరిగిందన్నారు. ఈ ఘటనకు రాజకీయ రంగు పులమడం ఏ రాజకీయ పార్టీ లకు తగదన్నారు. ఎమ్మెల్యే వేధించి వుంటే ఆ గ్రామ పార్టీ పెద్దలు, తోటీ విలేకర్లు, కుటుంబ సభ్యులతో తప్పక చర్చించి ఉండేవాడని, అలాంటిది ఏమీ లేదని కుటుంబ సభ్యులే చెప్తున్నారన్నారు. దాము మృతికి కారణాలు అన్ని పోలీసులు విచారణ చేస్తున్నారు. కీలక ఆధారాలు లభించాయి. త్వరలోనే వాస్తవాలు బయటకు వస్తాయన్నారు. అంతవరకు అవాస్తవాలు, కల్పిత కథనాలు మీడియాలో ప్రచారం చేయవద్దని, ఇది పోలీస్ ఎంక్వయిరీ కి ఆటంకం అవుతుందన్నారు. చనిపోయిన వ్యక్తిని గౌరవించాలని, అసత్యాలు ప్రచారం చేస్తే ఆ వ్యక్తిని అగౌరవ పరిచినట్టేనన్నారు. దాము కుటుంబానికి వైస్సార్సీపీ అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, రణస్థలం మండలం ఎంపీపీ ప్రతినిధి పిన్నింటి సాయికుమార్, జడ్పీటీసీ టొంపల సీతారాం, లావేరు మండలం ఎంపీపీ ప్రతినిధి రొక్కం బాలకృష్ణ, జడ్పీటీసీ మీసాల సీతంనాయుడు, ఎచ్చెర్ల మండలం ఎంపీపీ మొదలవలస చిరంజీవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వృత్తిపరమైన సేవలతోనే సమాజంలో గుర్తింపు : వీసీ

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : వృత్తిపరమైన సేవలతోనే సమాజంలో సరైన గుర్తింపు లభిస్తుందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ విసి ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు అన్నారు. వర్సిటీ రిజిస్ట్రార్గా రెండేళ్లపాటు పనిచేసి తన మాతృ సంస్థ అయిన ద్రావిడ యూనివర్సిటీ కుప్పం కు రిలీవై వెళు న్న ప్రొఫెసర్ సిహెచ్ రాజేంద్రప్రసాదను శనివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ వర్సిటీకి ఉన్నత విద్యా మండలికి చక్కని వారధిగా పనిచేసి వర్సిటీ అభివృద్ధికి రిజిస్ట్రార్ ఎంతగానో కృషి చేశారన్నారు శ్రీకాకుళం జిల్లా విద్యారంగం అభివృద్ధిలో తాను భాగస్వామ్యం కావడం ఆనందాన్ని ఇచ్చింది అన్నారు రెండేళ్లలో వర్సిటీ అభివృద్ధికి తన వంతు కృషి చేశానన్నారు ఈ కార్యక్రమంలో వర్సిటీ ప్రిన్సిపాల్స్ ప్రొఫెసర్ బిడ్డిక అడ్డయ్య డాక్టర్ ఎస్ ఉదయభాస్కర్ డాక్టర్ సిహెచ్ రాజశేఖర్ రావు విశ్రాంత ప్రొఫెసర్ తమ్మినేని కామరాజు తదితరులు పాల్గొన్నారు.

వేగవంతంగా శుద్ధ జల పైపులైన్ పనులు

విశాలాంధ్ర-పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ ప్రజలకు ఇంటింటికి కొళాయిల ద్వారా శుద్ధజలం అందించే ప్రాజెక్టు పనుల్లో భాగంగా 19వ వార్డు సూదికొండ ప్రాంతంలో వేగవంతంగా పైపులైన్ పనులు జరుగు తున్నాయి. ప్రధాన పైపులైన్ పనులను వార్డుకౌన్సిలం శిస్టు గోపి బృందావతి పర్యవేక్షణలో చేపట్టారు. ఈ సందర్భంగా శిస్టు గోపి మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు ప్రత్యేక చొరవతో ఇంటింటికి మంచినీరు అందించడం కోంస పనులు చేపట్టారన్నారు. కార్యక్రమంలో బగాది సింహాచలం, సీపాన శ్రీరాములు, చూరకాసుల మాధవరావు, మార్పు క్రిష్ణ, చిన్న, అనిల్, దివాకర్‌లు పాల్గొన్నారు.

గొర్లెపాడులో ముందస్తుగా లీపు సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని గొర్లేపాడు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో 2024 లీపు సంవత్సర ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఇన్‌చార్జ్ ఉపాధ్యాయులు మహేశ్వర చౌదరి మాట్లాడుతూ విద్యాపరంగా 2023 సంవత్సరంలో జరిగిన సంఘటలను గుర్తు చేసుకుంటూ రాబోయే నూతన సంవత్సరం 2024 లో చేపట్టాల్సిన విద్యా కార్యక్రమాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు తమ సృజనాత్మకతను ఉపయోగించి అందమైన రంగవల్లికలను గీయించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మారావు, శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య స్ఫూర్తి మణిహారం రాఘవదాసు

- గాంధీ మందిరంలో త్రిపురాన విగ్రహ ఆవిష్కరణ

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : స్వాతంత్ర్య ఉద్యమంలో జిల్లాకు చెందిన త్రిపురాన రాఘవ దాసు ఎందరో జిల్లావాసులకు స్ఫూర్తిగా నిలిచారని వక్తలు పేర్కొన్నారు. స్వాతంత్ర సమరయోధుల ప్రతినిధిగా నిస్వార్థమైన జీవితాన్ని ఆయన గడిపారన్నారు. నగరం శాంతిసగర్ కాలనీలో ఉన్న గాంధీ మందిరం స్వాతంత్ర్య సమరయోధుల స్మృతివనంలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు త్రిపురాన రాఘవదాసు నూతన విగ్రహాన్ని మాజీ మంత్రి డాక్టర్ త్రిపురాన వెంకటరత్నం శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్రోద్యమ కాలంలో గాంధీజీ పిలుపును అందిపుచ్చుకొని జిల్లాలో ప్రత్యేక కార్యక్రమాలను రాఘవదాసు నిర్వహించారన్నారు. జిల్లాకు చెందిన గౌతు లచ్చన్న, జస్టిస్ పున్నయ్య, చౌదరి నత్యనారాయణతో పాటు పలువురిని సమన్వయం చేసుకుంటూ త్రిపురాన రాఘవదాను ప్రజల్లో స్వాతంత్రోద్యమ కాంక్షను పెంపొందించా రన్నారు. స్వాతంత్ర సమరయోధుల స్మృతి వనంలో తన తండ్రి రాఘవదాసు విగ్రహాన్ని ప్రతిష్టించడం ఎంతో ఆనందంగా ఉందని వెంకటరత్నం అన్నారు. గాంధీ మందిర బృందం ప్రతినిధులు ఎం.ప్రసాదరావు, సురంగి మోహన్రావు, కొంక్యాన వేణుగోపాల్, పోలు మహంతి జగన్మోహన్ రావు మాట్లాడుతూ స్వాతంత్ర్య స్ఫూర్తిని నిరంతరం జ్వలింపచేసిన వ్యక్తి రాఘవదాసు అన్నారు. జిల్లా పౌరసంబంధాల అధికారి బాల్మాన్సింగ్ మాట్లాడుతూ త్రిపురాన రాఘవదాను పేరిట కుటుంబం ప్రజా సేవలో నిరంతరం శ్రమిస్తూ ఎందరికో స్ఫూర్తిగా నిలిచారన్నారు. టిడిపి పూర్వ జిల్లా అధ్యక్షుడు చౌదరి బాబ్జీ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తిని నింపే విధంగా రాఘవదాను పనిచేశా రన్నారు. సీనియర్ న్యాయవాది తంగి చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లా చరిత్రలో త్రిపురాన రాఘవదాను ప్రత్యేక స్థానాన్ని లిఖించుకున్నారన్నారు. కమిటీ బృందం విగ్రహదాత త్రిపురాన వెంకటరత్నానికి శాలువా, మెమెంటో ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం అధికారి నారాయణరావు, గాంధీ మందిర బృందం బరాటం లక్ష్మణరావు, జామి భీమశంకర్, సటుకు మోహన్, కొంక్యాన మురళీధర్, కోట సావిత్రమ్మ, బాడాన దేవభూషణ్, పొన్నాడ రవికుమార్, మహిబుల్లాఖాన్, గుత్తు చిన్నారావు, కె.వి.జె. రాధాప్రసాద్, సక్క శంకరరావు, కొమ్ము రమణమూర్తి, కె.వి.పద్మావతి, కూస సత్యం తదితరులు పాల్గొన్నారు.

పలాసలో ఉద్రిక్తత

- మంత్రి డా.సీదిరిని చుట్టుముట్టిన అంగన్వాడీలు
- ప్రభుత్వం దృష్టికి అంగన్వాడీ సమస్యలు..
- రాష్ట్ర మంత్రి డా. సీదిరి హామీ

విశాలాంధ్ర-పలాస : అంగన్వాడీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ కార్యకర్తలు చేస్తున్న నిరసన లో భాగంగా రాష్ట్ర మంత్రి డా. సీదిరి కార్యాలయం ముట్టడి చేయాలని యూనియన్ నాయకులు ఇచ్చిన పిలుపుతో శనివారం అంగన్వాడీలు భారీగా రాష్ట్ర మంత్రి కార్యాలయం వద్దకు చేరుకోవడం తో తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. కార్యాలయం ప్రాంతం లో గల గేట్లు బద్దలు కొట్టి పోలీసులను ప్రక్కకు నెట్టి బారికేడ్లను తొలగించి వందలాదిగా అంగన్వాడీ లు చేరుకోవడంతో ఒక్కసారిగా గందరగోళం నెలకొంది. కాశీబుగ్గ, టెక్కలి, కోటబొమ్మాళి, ఇచ్ఛాపురం, సోంపేట, మందస ఐసిడిఎస్ ప్రాజెక్టుల నుంచి బారీగా అంగన్వాడీ కార్యకర్తలు చేరుకొని మంత్రి కార్యాలయం గేట్ వద్ద ధర్నా చేపట్టారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని మంత్రి కార్యాలయం లోపలికి వెళ్ళకుండా అడ్డుకున్నారు. సుమారు గంట పాటు కూర్చుని ధర్నా చేస్తూ ఒక్కసారిగా అంగన్వాడీ కార్యకర్తలు మంత్రి కార్యాలయానికి చొరబడ్డారు. పోలీసులు వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించి నప్పటికీ బారికేడ్లను తొక్కి దూసుకుపోయారు. దీంతో కాశీబుగ్గ సిఐ నవీన్ కుమార్, కాశీబుగ్గ రూరల్ సిఐ శంకర్రావుతో పాటు మంత్రి సెక్యూరిటీ గన్‌మెన్‌లు నియంత్రించారు. చివరకు మంత్రి డా.సీదిరి అప్పలరాజు అంగన్వాడీ కార్యకర్తలు వద్దకు వచ్చేసరికి తమ సమస్యలు పరిష్కరించా లంటూ చుట్టుముట్టారు. దీంతో మరింత ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. అనంతరం అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. సుదర్శనం వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రం ను మంత్రి డా. సీదిరికు అందజేశారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి అంగన్వాడీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళడం జరుగుతుందని, అంగన్వాడీ కార్యకర్తలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి బి హైమావతి, జిల్లా కోశాధికారి ఎన్ హైమావతి, కమిటీ సభ్యురాలు వి హేమలత, బి ఆదిలక్ష్మి, పలాస ప్రాజెక్టు అధ్యక్షురాలు కె జ్యోతి, టెక్కలి ప్రాజెక్టు అధ్యక్షురాలు వాణి, శ్రీదేవి సిఐటియు జిల్లా కార్యదర్శులు ఎన్ గణపతి, ఎస్ లక్ష్మి నారాయణ, ఎఐటియుసి నాయకులు చాపర వేణుగోపాల్, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టాలి

- కలెక్టర్ శ్రీకేష్ బి లాఠకర్
- చెక్ పోస్టుల వద్ద విస్తృత తనిఖీలు : ఎస్పీ రాధిక

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : జిల్లాలో మాదకద్రవ్యాలు అక్రమ రవాణాను అరికట్టాలని వివిధ శాఖల అధికారులను కలెక్టర్ శ్రీకేష్ బి లాఠకర్ ఆదేశించారు. శనివారం ఉదయం జిల్లా పోలీసు కార్యాలయంలో వర్చువల్ విధానం ద్వార నార్కో కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్‌గా కలెక్టర్ శ్రీ కేష్ బి లాఠకర్, జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక కన్వీనర్‌గా నిర్వహించిన జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో సభ్యులుగా ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్, సబ్ కలెక్టర్, ఆర్డీఓలు, డీఈఓ, డీఎంహెచ్, జిల్లా వ్యవసాయాధికారి పాల్గొన్నారు. ఈ కాన్ఫరెన్స్ నందు ముందుగా గత నెలలో జరిగిన జిల్లా స్థాయి సమన్వయ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల, అమలపై కలెక్టర్, ఎస్పీ ఆరా తీశారు. కమిటీ చైర్మన్ కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ అక్రమ రవాణాలను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రానున్న మూడు నెలల్లో అవసరమైన సిబ్బందిని కేటాయిస్తూ నాటు సారా నిర్మూలనకు చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు సమన్వయం చేసుకుంటూ నాట్ సార తయారి అవకాశమున్న ప్రాంతాల్లో రైడ్స్, కార్డన్ చేర్చ్ లు నిర్వహించాలని తెలిపారు. జిల్లాలోని గంజాయి ఉత్పత్తి లేకపోయి నప్పటికీ ఒడిస్సా రాష్ట్రం నుంచి అక్రమంగా రవాణా జరిగే అవకాశం ఉన్నందున చెక్పోస్ట్‌ల వద్ద తనిఖీలు చేపట్టి గంజాయి అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో నిర్మూలించాలని ఆయన పేర్కొన్నారు. ఎస్పీ రాధిక మాట్లాడుతూ జిల్లా సరిహద్దు కేంద్రాల్లో చెక్పోస్టులు వద్ద సిబ్బందిని ఏర్పాటుచేసి విస్తృతంగా వాహనాలు తనిఖీ చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఇచ్ఛాపురం, పాతపట్నం చెక్పోస్టులు తోపాటు అదనంగా మారో రెండు చెక్పోస్టులను కొత్తూరు, మెలియపుట్టి వద్ద అంతర్రాష్ట్ర చెక్పోస్టులు ఏర్పాటు చేసి మరింత భద్రత పంచుతున్నామని ఆమె తెలిపారు. జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగం నియంత్రణ చర్యలలో భాగంగా జిల్లా పోలీస్ యంత్రాంగం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ విభాగం సమన్వయంతో జాయింట్ రైడ్స్ నిర్వహిస్తున్నామని అదేవిధంగా రైల్వేస్టేషన్లో బస్ స్టేషన్లు పోలీస్ జాగిలాలతో తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు కార్యాలయం నుంచి ఎస్ఈ బి జెడి ఎస్.మణికంఠ, ఎడిషన్ ఎస్పి విఠలేశ్వరరావు, డి.ఎం.అండ్.హెచ్.ఓ అనురాధ, ఆర్టీసి డీఎం పిబి మల్లిఖర్జురావు, సిఐలు పీ శ్రీనివాస్, ఎస్ఈబి అధికారులు నాగేశరరావు, వర్చ్యల్ ద్వార ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

సేవలతో సామాజిక గుర్తింపు : మాజీ ఎమ్మెల్యే శివాజీ

విశాలాంధ్ర-సోంపేట : నిరంతరం మంచి సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో ఉన్నతమైన గుర్తింపు లభిస్తుందని అటువంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని మాజీ మంత్రి గౌతు శ్యామ సుందర శివాజీ పేర్కొన్నారు. సోంపేటలో శనివారం సాయంత్రం శ్రీశయన చైతన్యదీపిక 2024 క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైతన్యదీపిక చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. చేపడుతున్న సేవా కార్యక్రమాల దృశ్యమాలికను కేలండర్‌లో ముద్రించడం ఎంతో ఆనందంగా ఉందని అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు దేవాడ మోహనరావు, ప్రధాన కార్యదర్శి దుద్ది వీర్రాజు, ప్రతినిధులు బీన ఆనంద్, పొడుగు కామేష్, దుద్ది శ్రీనివాసరావు, బంజు లోకనాథం, బల్ల జానకిరావు, బంజు వైకుంఠరావు, తడక మాధవరావు, జాక కేశవ రావు, దూగాన లోకనాథం, తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులను రెగ్యులర్ చేయాలి

జనసేన ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహనరావు

విశాలాంధ్ర-ఆమదాలవలస : పారిశుద్ధ్య కార్మికులను రెగ్యులర్ చేయాలని జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ పేడాడ రామ్మో హనరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద పారిశుధ్య కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె శిబిరం వద్దకు వెళ్లి వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 2019 ఎన్నికలకు ముందు అసెంబ్లీ లోను ఆ తరువాత నిర్వహించిన పాదయాత్ర లోనూ మున్సిపల్ కాంట్రాక్ట్ మరియు అవుట్ సోర్సింగ్ కార్మికు లందరిని వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు నెలల్లో రెగ్యులర్ చేసి సమాన పనికి సమానం వేతనం చెల్లి స్తామని, పర్మినెంట్ సిబ్బందికి సిపిఎస్ ను వారం రోజుల్లోనే రద్దు చేస్తామని, నాడు హామీ ఇచ్చారని కానీ నేటికీ అమలు చేయక పోవడం సిగ్గుచేటని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు సంవ త్సరాలు పూర్తి కావస్తున్న ఇచ్చిన హామీలను నేటికీ నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యల పరిష్కరించకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట తప్పి మడమ తిప్పారని మండిపడ్డారు. నిత్యా వసరాల ధరలు బగ్గు మంటున్నా యని ఇటువంటి దుర్భర పరిస్థితుల్లో పారిశుద్ధ్య కార్మికులు ఎలా బతికేదని కుటుంబాలను ఎలా పోషించు కునేదని ప్రభుత్వాన్ని ప్రశ్నిం చారు. మున్సిపల్ ఆప్కాస్ ఉద్యోగులు కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాట్యూటీ సగం జీతం పెన్షన్ గా ఇవ్వాలని డిమాండ్ చేశారు. వైసిపి ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మి కుల సమస్యలను పరిష్కరించకపోతే రానున్నది జనసేన టిడిపి సంకీర్ణ ప్రభుత్వ మేనని మేం అధికారంలోకి వచ్చాక వారి సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు పాత్రుని పాపారావు, సరుబుజ్జిలి జనసేన మండలాధ్యక్షుడు పైడి మురళీమోహన్, జన సైనికులు కోటేశ్వరరావు, ప్రసాద్, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కారించాలి

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: మున్సిఫల్ పరిధిలో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇచ్చి సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని ఏ.పి. మున్సిఫల్ వర్కర్స్ యూనియన్ (ఏ.ఐ.టి.యు.సి.) అనుబంధం జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శులు మాడుగుల రాఘవ, కళ్యాణి అప్పల రాజులు డిమాండ్ చేశారు. కార్మిక సంఘాల జే.ఏ.సి.పిలుపు మేరకు శనివారం మున్సిఫల్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ.పి. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏ.ఐ.టి.యు.సి. అనుబంధం) సంఘం మరియు జాయింట్ ఏక్షన్ కమిటి పిలుపులో భాగంగా రాష్ట్రంలో ఉన్న 123 మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికుల ను పర్మినెంట్ చెయ్యాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం కనీసం రూ.26వేలు ఇవ్వాలని, జి.ఓ నెంబర్.7 ప్రకారం స్వచ్ఛ ఆంధ్ర క్లాప్ డ్రైవర్లకు రూ.18500లు జీతం చెల్లించాలని అన్నారు. పర్మినెంట్ ఉద్యోగులకు డి.ఏ.లు ఎన్కస్మెంట్ జీ.పి.ఎఫ్. ఖాతాల్లో జమా చెయ్యాలని, ఇంజినీరింగ్ కార్మికులకు హెల్త్ ఎండ్ రిస్క్ అలవెన్సులు అమలు చేయాని నిరసన తెలుపుతూ “ధర్నా” చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు కొమర. భాస్కరరావు, ఏ.ఐ.టి.యు.సి.జిల్లా అధ్యక్షుడు డోల శంకర రావు, ముఖ్య సలహాదారు చిక్కాల గోవింద రావు, సీపీఐ నాయకులు టి.తిరుపతి రావు, మున్సిపల్ నాయకులు కె.వేణుగోపాల్, ఏ. పెద్ద మణి, కె.రామచంద్ర రావు, ఎన్.పార్థసారథి, ఆర్.గణేష్, గురుమూర్తి, బాబురావు, తిరులరావు, సీతమ్మ, లలిత, పూలవతి, మంగవేని, ఇందిరా, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

నూతన రైతుభరోసా కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-సారవకోట/జలుమూరు : మండలం పెద్ద లంబ సచివాలయం గ్రామంలో రూ.21.80 లక్షలుతో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు, నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ, ప్రారంభించారు. వీరితోపాటు మండల అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ, సారవకోట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పిఎస్ఈల తొలగింపులో అలసత్వం వద్దు : కలెక్టర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: ఓటర్ల జాబితా నుండి ఫోటో సారూప్య (పిఎస్ఈ) నమోదులు, డేటా సారూప్య నమోదులు (డిఎస్ఈ) తొలగించడంలో ఎలాంటి అలసత్వం పనికి రాదని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. ఈఆర్వో, ఏఈఆర్వోలతో శనివారం మధ్యాహ్నం ఆయన జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఎస్ఆర్)-2024పై ఆయన సమీక్ష నిర్వహించారు. ఒకే ఫోటోతో రెండు అంతుకు మించి ఉన్న ఓట్లను తొలగించడం లేదా సరి చేయడంలో ఇచ్ఛాపురం, సోంపేట, ఎచెర్ల తహసీల్దార్లు నిర్లక్ష్యం వహించారని అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇంకా చాలా చోట్ల ఒకే ఇంటి నంబర్ తో ఉన్న ఓట్లను సరి చేయాలన్నారు. జిల్లాలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగస్వాములైన అధికారులందరూ రెండు రోజులలో దాదాపు ఐదు వేల పిఎస్ఈ, డిఎస్ఈ లను సరి చేయాల్సిందేనని ఆదేశించారు. ఎక్కడా సాంకేతిక లోపం లేదని, సవరణలకు, క్లైములు పరిష్కారానికి జనవరి 12ను ఎలక్షన్ కమీషన్ డెడ్ లైన్ గా విధించిందని, జనవరి 22న పూర్తి స్థాయి ఓటర్ల జాబితా ప్రచురణ ఉందని అన్నారు. సమావేశంలో డీఆర్వో ఎం.గణపతిరావు ఉన్నారు.

ఇతర ఖర్చుల పేరుతో రూ.11 లక్షలు చూపించడం సరికాదు

- కౌన్సిలర్ శ్రీకాంత్ ఖండన
- ఇతర ఖర్చులు ఉంటాయి... బూతద్దంతో చూడొద్దు... చైర్మన్ బల్ల వ్యాఖ్య
- వాడిగావేడిగా మున్సిపల్ బడ్జెట్ సమావేశం

విశాలాంధ్ర-పలాస : ప్రజల నుండి పన్నుల రూపేణా వసూళు చేస్తున్న ప్రజా ధనం ఇతర ఖర్చుల పేరుతో 11 లక్షల రూపాయలంటూ ఎజెండా చూపించడం సరికాదని, ఒక అంశంలో రూ.2.07 లక్షలకు సవరణలో 27 లక్షలుగా బడ్జెట్ ఎజెండాలో అంకెలు తప్పుపడిందని దీని వలన మెత్తం బడ్జెట్‌లో రూ.20 లక్షలు వ్యత్యాసం రావడంతో బడ్జెట్ స్వరూపం మారిపోతుందని దీనిని సరిచేయాలని వైసీపీ కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్, టీడీపీ కౌన్సిలర్ వజ్జ బాబురావు అన్నారు. శనివారం మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అధ్యక్షత న 2023-24 బడ్జెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎజెండా లో అన్ని ఖర్చులు విడివిడిగా పెట్టి ఇతర ఖర్చులు అంటూ ఏడాదికి 11 లక్షలు రూపాయలు వెచ్చిస్తున్నట్లు బడ్జెట్ లో పెట్టడం జరిగిందని అసలు ఇతర ఖర్చులు అంటే ఏమిటి..? ఇంత వరకు పెట్టిన వివరాలు చెప్పాలని ఇతర ఖర్చుల పేరిట 11 లక్షల రూపాయలు ప్రజాధనం వృదా చేయడం సరికాదని వజ్జ బాబూరావు, శ్రీకాంత్ లు ధ్వజమెత్తారు. దీనిపై చైర్మన్ బల్ల గిరిబాబు సమాధానం చెబుతూ ఎక్కువ ఆదాయం కలిగిన పెద్ద మున్సిపాలిటీకి తరచూ అతిధులు రావడం జరుగుతుందని, దీనితో ఇతరాత్ర ఖర్చులు జరుగుతాయని, అంతేకాకుండా చాలా ప్రదేశాల్లో పవరబోర్లు ఎప్పటికప్పుడు మరమత్తులకు గురతున్నాయని తక్షణమే వాటిని మరమత్తు చేపట్టాలని ఇలాంటి ఇతర ఖర్చులపై సభ్యులు భూతద్దంతో చూడడం సరికాదని అన్నారు. ఇప్పటివరకు చేసిన ఇతర ఖర్చుల బిల్లుల వివరాలు 24 గంటలలోగా సభ్యులకు సమాచారం అందించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో జరుగుతున్న ప్రతీ ఖర్చు వేరు వేరుగా లక్షలు, కోట్ల రూపాయలలో బడ్జెట్‌లో చూపించడం జరిగిందని, అన్నింటికి విడివిడిగా బడ్జెట్ లో చూపించిన తరువాత మళ్లీ ఇతర ఖర్చులు అంటూ 11 లక్షల రూపాయలు ఏడాదికి చూపిస్తే ఎవరికైనా అనుమానం రాదా అని ప్రశ్నించారు. కౌన్సిలర్ దుర్గాశంకర్ పండా మాట్లాడుతూ చేపల చెరువు వలన మున్సిపాలిటీకి ఏడాది పది నుండి ఇరవై వేల రూపాయలు ఆదాయం మాత్రమే చూపిస్తున్నారని. అసలు మనకు ఎన్ని చెరువులు ఉన్నాయి. వివరించాలని, వాటిని సొసైటీలకు వేలంపాట ద్వారా ఇస్తే మున్సిపాలిటీకి ఆదాయం పెరిగే అవకాశం ఉందన్నారు. దీనిపై చైర్మన్ బల్ల గిరిబాబు సమాధానం చెబుతూ ఇకపై చెరువులు అన్ని సొసైటీలకే వేలం ద్వారా అప్పగించడం జరుగుతుందన్నారు. దువ్వాడ శ్రీకాంత్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో కబేళాలను ఎవరు పర్యవేక్షిస్తున్నారని ప్రశ్నించారు. మున్సిపాలిటీ పరిధిలో విచ్చలవిడిగా ఆవు మాంసం విక్రయాలు జరుగుతున్నాయని, ఈ విషయం అందరికి తెలిసినప్పటికీ ఎందుకు పట్టించుకోవడం లేదని, గోమాంసం విక్రయం నేరమని దీనిని అరికట్టాలని కోరారు. దీనిపై చైర్మన్ గిరిబాబు సమాదానం చెబుతూ మున్సిపాలిటీలో గోమాంసం విక్రయాలపై తక్షణమే చర్యలు చేపట్టాలని, గోమాంసం విక్రయం పెద్ద నేరమని దీనిని సీరియస్‌గా తీసుకోవాలని అధికారులకు అదేశించారు. అస్తిపన్ను, ఖాళీస్థలాల పన్నుల విషయంలో సవరణ బడ్జెట్ అంచనా బడ్జెట్‌లో పెద్దగా తేడాలు కనిపించడంలేదని అంచనాలు పెంచి వాటి ద్వారా మున్సిపాలిటీకి అదాయం పెంచుకోవాలని కోరారు. అదేవిదంగా చాలాచోట్ల ఉన్న పవర్ బోర్‌ల వద్ద ప్యానెల్ బోర్డులు మరమత్తులకు గురవుతున్నందు వలన ఆయా ప్రాంతాలలో ప్రజలు నీటి ఎద్దడి ఎదుర్కుంటున్నారని దీనిపై దృష్టిసారించాలని కోరారు. దీనిపై చైర్మన్ బల్ల గిరిబాబు సమాదానం చెబుతూ మున్సిపాలిటీలో ప్రతీ దానిపై 15 శాతం పన్ను పెంచుతున్నామని పన్నులు ఎక్కువగా పెంచి ప్రజలను ఇబ్బందులు పెట్టకూడదనే భావనతో పనిచేస్తున్నామని. గత బకాయిలు ఎక్కువగా వసూలు అవుతున్న నేపద్యంలో మున్సిపాలిటీలో ఆదాయం గమనీయంగా పెరిగిందని అన్నారు.

బడ్జెట్ స్వరూపం.... పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ బడ్జెట్ ప్రారంభనిల్వ 2022-23కు అసలు రూ.26.46,94,478, 2023-24 అంచనా బడ్జెట్ రూ.28.91.46.679 చూపించి, సవరణ బడ్జెట్ రూ. 26.96.10.783 వేయగా రూ.28.81,18,006లును అంచనా బడ్జెట్‌తో సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

మంత్రి డా. సీదిరి క్షమాపణ చెప్పాలి

సిపిఐ నాయకులు చాపర వేణుగోపాల్

విశాలాంధ్ర-పలాస : మంత్రి అప్పలరాజు కార్మిక సంఘం సిఐటియూను కించపరుస్తూ మాట్లాడడం తగదని సిపిఐ పలాస నియోజకవర్గ కార్యదర్శి సిహెచ్ వేణుగోపాల్ అన్నారు. సిఐటియు, ఏఐటియుసి సంఘాలు కార్మిక పక్షాన నిస్వార్థ పోరాటాలు చేస్తున్నాయని, ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న మంత్రి జాతీయస్థాయి గుర్తింపు కలిగిన ప్రజా సంఘాల కోసం కించపరిచేలా మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, మంత్రి తన మాటలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం.

మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి

ఏఐవైఎఫ్ నాయకులు యుగంధర్, శ్రీనివాసరావు

విశాలాంధ్ర-టెక్కలి : రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను మెగా డీ ఎస్సీ ద్వారా భర్తీ చేస్తానని ముఖ్యమంత్రి పాదయాత్ర సమయంలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు వెంటనే నోటిఫికేషన్ వేసి భర్తీ చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.యుగంధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాసరావులు డిమాండ్ చేశారు. టెక్కలిలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఏర్పడి నాలుగు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వలేదనీ, వేలకు వేలు కోచింగ్ సెంటర్లకు ఫీజులు చెల్లిస్తూ, తల్లిదండ్రులకు భారమవుతూ డీఎస్సీ కోసం నిరుద్యోగ యువత ఎదురుచూస్తున్నారని, కొందరైతే చాలీచాలని జీతాలతో ప్రైవేట్ స్కూళ్లలో పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డీఎస్సీ నోటిఫికేషన్ ఎప్పుడు వస్తుందా అని నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారని, ఎన్నికలలో ఇచ్చిన హామీ ఇప్పటి వరకు నెరవేర్చకపోవడం దారుణం అన్నారు. రాష్ట్రంలో అనేకమంది ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల నోటిఫికేషన్ లేక తీవ్ర అవస్థలు పడుతున్నారని, ప్రభుత్వ శాఖలలో లక్షలాది పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ ప్రభుత్వం మాత్రం ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడంలో విఫలమైందని అన్నారు. జగన్ పాదయాత్ర చేస్తున్న సందర్భంలో రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య లేకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగం, ఉపాధి అవకాశాలను కల్పిస్తామని చెప్పి ఇంతవరకు సరైన ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. వెంటనే మెగా డీఎస్సీ నిర్వహించి, అన్ని ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాలు కల్పించకుండా కాలయాపన చేస్తే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధమై ఉధృతం చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు ప్రవీణ్, ప్రేమ్‌చంద్, చైతన్య పాల్గొన్నారు.

నిరుపేద ప్రతిభావంతులైన విద్యార్థులకు కాస్మోటిక్స్ పంపిణీ

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలము నౌపాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో , బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ హైద్రాబాద్ వారిచే నౌపడ ప్రాజెక్ట్ వారి అధ్వర్యంలో 15మంది అనాథ, నిరుపేద, ప్రతిభావంతులైన విద్యార్థులకు సెప్టెంబర్ నెలకు సంబందించిన కాస్మోటిక్ వస్తువులు శనివారం పంపిణీ చేశారు. అక్టోబర్ నెలకు సంబంధించిన దుస్తులు, నవంబర్ నెలకు సంబంధించిన దుప్పట్లు, డిసెంబర్‌కి నూతన దుస్తులు పంపిణీ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం భానుప్రకాష్, చైర్మన్ సి వి రాజా మాస్టర్, బిగ్ హెల్ప్ డైరెక్టరు యల్ జయకృష్ణా రెడ్డి చేతులు మీదుగా జరిగింది. పాఠశాల అభివృద్ధికి, పిల్లలకు ఎంతో సహకారం అందిస్తున్న బిగెల్ప్ ఫౌండర్ చాంద్ పాషా కు పాఠశాల హెచ్ యం భానుప్రకాష్ దన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో అరుణ్ కుమార్, అసిరి నాయుడు, రమేష్, లావణ్య, సూర్యనారాయణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బోధనలో ఉపాధ్యాయులు మెలకువలు పాటించాలి

విశాలాంధ్ర-జలుమూరు : ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు బోధనలో మెలకువలు పాటించాలని జిల్లా అకాడమిక్ మోనటరింగ్ అధికారి గుంట లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. జలుమూరు ఉన్నత పాఠశాలలో జరిగిన స్కూల్ కాంప్లెక్సు సమావేశంలో గురువారం పాల్గొని సూచనలు చేశారు. గ్రంధాలయాల ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజెప్పాలన్నారు. ప్రజల భాషలో విద్యా పరిపాలన కోసం అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో వలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

పాతపట్నం కాంగ్రెస్‌కు ధీటైన అభ్యర్థి కావలెను

విశాలాంధ్ర-కొత్తూరు : శ్రీకాకుళం జిల్లాలో ప్రాధాన్యత గల పాతపట్నం నియోజక వర్గంలో వందేళ్ల పైగా చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో పోటీ చెయ్యడానికి సరిట్కన అభ్యర్థి కరువైపోయారు అని ఆ పార్టీని అభిమానించే వారి మధ్య చర్చసాగుతుంది. గత ఎన్నికల్లో (2019 ఎన్నికలు) పక్క నియోజకవర్గం ఆ పార్టీకి చెందిన ఒక కార్యకర్త బానా రాము ను కాంగ్రెస్ అభ్యర్థిగా నిలిపింది ఆ ఎన్నికల్లో రాము కు 1702 ఓట్లు వచ్చాయి (పొలైన ఓట్లలో 1 శాతం) కాగా తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం. వరించింది. ఇదీ కాక వైఎస్ షర్మిల. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపడతారాన్న. వార్తలు వెలువడుతున్న నేపథ్యంలో పాత పట్నంలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఎవరన్న చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతుంది గతం వలె కాక ధిట్టైన అభ్యర్థి ని ఈ సారి కాంగ్రెస్ ఇక్కడ నిలిపే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు ఒకసారి గతం లోకి వెళ్తే ...2009 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పార్వతీపురం నియోజకవర్గంలో ప్రాతినిధ్యం వహిస్తున్న శత్రుచర్ల విజయ రామరాజును తీసుకువచ్చి పాతపట్నం కాంగ్రెస్ అభ్యర్థిగా నిలబెట్టి విజయం సాధించారు. ఇక 2014 ఎన్నికల్లో యువకుడు రాజకీయ కుటుంబం నుండి వచ్చిన పాలవలస కరుణాకరన్ ను కాంగ్రెస్ అభ్యర్థిగా నిలిపి ఓటమి చెందింది. ఆ తరువాత 2019 ఎన్నికలు వచ్చేసరికి ఆ పార్టీకి సరైన అభ్యర్థి పాతపట్నంలో కరువైనారు పక్క నియోజకవర్గంకు చెందిన కాంగ్రెస్ ను అభిమానించే. బానా రామును పాతపట్నం అభ్యర్థిగా కాంగ్రెస్ నిలిపింది, ఇప్పుడు తాజా రాజకీయ పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్‌లో కాస్తో కూస్తో కాంగ్రెస్ పార్టీకి కొంత సానుకూల వాతారణం ఉంది. పాలవలస కరుణాకర్ కు ఎన్నికల్లో పోటీ చేసే ఆలోచన లేదని ఆయన విశాలాంధ్రకు వివరణ ఇచ్చారు. ఈ నేపథ్యంలో పాతపట్నం నియోజికవర్గంలో రానున్న ఎన్నికల్లో ఇటు అధికార వైసీపీకి, ప్రధాన ప్రతిపక్షం టీడీపీకి అంగ,అర్థబలం ఉన్న అభ్యర్థులనే ఆయా పార్టీలు నిలుపుతాయి. మరి కాంగ్రెస్ పార్టీకి సరియైన అభ్యర్థిని నిలవడానికి వెదుకులాట తప్పదని రాజకీయా పరిశీలకులు భావిస్తున్నారు.

అవధానం ద్వారా వినోదదాయకమైన విజ్ఞానం

విశాలాంధ్ర-సోంపేట : గణిత దశావధానం ద్వారా వినోదదాయకమైన విజ్ఞానాన్ని పొందవచ్చని గణిత అవధాని మద్దు తిరుపతిరావు పేర్కొన్నారు. సోంపేటలో గల శారద విద్యానికేతన్‌లో శనివారం అవధాన కార్యక్రమం నిర్వహించారు. ఆద్యంతం ఆసక్తికరంగా జరిగిన ఈకార్యక్రమంలో ఘనమూలాలు, సమస్యాపూరణం, పంచమ మూలాలు, మనోసంకలనం, దత్త భిన్నాంకం, వార గణన, మొదలైన అంశాలపై విద్యార్థుల ప్రశ్నలకు అవధాని తిరుపతిరావు తన సమాధానాలతో అందరినీ అబ్బురపరిచారు. ఈ సందర్భంగా అవధానిని ఘనంగా సత్కరించారు.

31న అల్లర్లకు పాల్పడితే కేసులు నమోదు చేస్తాం : ఎస్ఐ షేక్‌మహ్మద్‌అలీ

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : డిసెంబర్ 31న యువత గ్రామ, మండల కేంద్రంలోని అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కోటబొమ్మాళి ఎస్సై షేక్‌మహ్మద్ అలీ అన్నారు. న్యూ ఇయర్ వేడుకలు ప్రారంభం కానున్న నేపథ్యంలో శనివారం ఆయన స్థానిక పోలీస్‌స్టేషన్లో విలేకరులతో మాట్లాడుతూ న్యూఇయర్ వేడుకలుకంటే ముందు రోజు జరుపుకునే థర్టీ ఫస్ట్ నైట్‌లో యువత తాగిన మైకంలో అత్యుత్సాహం ప్రదర్శించకుండా వేడుకను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. డిసెంబర్ 31వ రోజు న్యూ ఇయర్ వేడుకలు ముగిసేంతవరకు పూర్తి స్థాయిలో డ్రింక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తామని, అందులో పట్టుబడితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. మండల కేంద్రంలో ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్లు తీసి అధిక శబ్దాలతో రోడ్లపైకివచ్చి, డ్రింక్ చేసే వ్యక్తులపై కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు. నూతన సంవత్సరం వేడుకల్లో ఎవరూ మండల కేంద్రంలోని వివిధ కాలనీలో వీధి దీపాలను ధ్వంసం చేయడం గానీ, ప్రభుత్వ ఆస్తులకు భంగం కలిగిస్తే ఉపేక్షించమన్నారు.

పెద్దలంబలో గడప గడపకు కార్యక్రమం

విశాలాంధ్ర-సారవకోట/జలుమూరు : మండలం పెద్ద లంబ సచివాలయం పరిధి గోవర్ధన పురం గ్రామాల్లో శనివారం ఉదయం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ మాజీ ఉప ముఖ్యమంత్రి జిల్లా పార్టీ అధ్యక్షులు నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్, పార్టీ సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అన్న విషయాన్ని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాల బుక్లెట్లను లబ్ధిదారులకు అందించారు. ఈకార్యక్రమంలో సారవకోట మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

కక్కలేక... మింగలేక!

- ఆడుదాం ఆంధ్రా సేవలను ఒత్తిడిగా భావిస్తోన్న సచివాలయ ఉద్యోగులు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : ఆడుదాం ఆంధ్రకు సంబంధించిన సేవలు అందించడం తమకు అదనపు భారంగా పరిణమించిందని.. ఫలితంగా తీవ్ర ఒత్తిడికి గురవుతు న్నామని సచివాలయ ఉద్యోగులు వాపోతు న్నారు. కీలక భూమిక వహించాల్సిన పిఈటీలు అతిథ లుగా వ్యవహరించి సంబంధిత బాధ్యతలనుంచి సునా యాశంగా తప్పించుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. అన్నింటా వాలంటీర్ల సేవలు విరివిగా అందుతున్నా యన్న భ్రమలో వున్న ప్రభుత్వ పెద్దలు, అధికార యంత్రాంగం సచివాలయ ఉద్యోగులపై పరోక్షంగా ఒత్తిడి పెంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలమేరకు ఆటలాడించి.. విధానపరంగా స్కోర్లు వేయించాల్సిన పిఈటీలు ఆ వ్యవహారాల్లో తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తుండడాన్ని సచివాలయ ఉద్యోగులు (ముఖ్యంగా ఆడుదాం ఆంధ్ర బాధ్యతలు నిర్వర్తిస్తున్న వారు) జీర్ణించుకోలేక పోతున్నారు. దీంతో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ఏదోలా మమ అనిపించేయడం సచివాలయ ఉద్యోగులకు అనివార్యమైందని పరిస్థితులు చెబుతున్నాయి. ఆటలాడించడం ఒక ఎత్తైయితే స్కోర్లు వేయడం.. అప్లోడ్ చేయించడం వంటివి మరో ఎత్తుని బాధ్యతలతో సతమతమవుతున్న వారు విసుక్కుంటు న్నారు. పిఈటీలకు పూర్తి బాధ్యతలు అప్పజెప్పాలన్న స్పృహలో అధికార యంత్రాంగం లేకపోవడాన్ని తప్పుపడుతున్నారు. అదిలావుంచితే.. వాలంటీర్లు ప్రతినిత్యం సచివాలయాల వద్ద అందుబాటులో వుంటారన్న చందంగా మండల స్థాయి అధికారులు మొదలుకొని ముఖ్యమంత్రి వరకు వాలంటీర్ల సేవలపై అతిగా ఊహించు కుంటున్న పరిస్థితిపై సచివాలయ ఉద్యోగులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. క్షేత్ర స్థాయిలో పరిస్థితులను అధ్యయనం చేయకుండా ప్రతీ పథకానికి వాలంటీర్లతో ముడిపెట్టడం వల్ల పరోక్షంగా సచివాలయ ఉద్యోగులు తీవ్ర ఒత్తిడి గురవుతున్నారన్నది వారిలో అధిక సంఖ్యాకుల వాదన. అయితే.. తమ వేదన మండల స్థాయి ఉన్నతాధికారులకు పంచుకోలేక. జిల్లా స్థాయిలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయలేక.. అంటే కక్కలేక.. మింగలేక.. కాలాన్ని వెళ్లబుచ్చుతున్నట్లు పరిస్థితులు చాటిచెబుతున్నాయి. ముఖ్యంగా వెల్ఫేర్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు, అధికార యంత్రాంగం క్షేత్ర స్థాయిలో పరిస్థితులను అధ్యయనం చేసి ఎవరికి ఏ పని అప్పజెప్పాలో గ్రహించి ఆమేరకు కార్యక్రమాలను ముందుకు నడిపించి విజయవంతం చేయాల్సిందిగా పలువురు సచివాలయ ఉద్యోగులు కోరుతున్నారు.

నేడు ఊడికలపాడులో సత్సంగ సమావేశం

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : మండలం చీపుర్లపాడు పంచాయతీ ఊడికలపాడు శ్రీరామ మందిరంలో ఆదివారం ఉదయం 8 గంటలకు కోటబొమ్మాళి ఆర్యా సమాజంవారిచే గాయత్రీ మహాయజ్ఞం, 9 గంటల నుంచి 1గంటవరకు సత్సంగ సమావేశం నిర్వహించటం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ సత్సంగ సమావేశానికి సభాధ్యక్షులుగా శ్రీరామక్రిష్ణ రమణ కరుణ గీతాశ్రమంకు చెందిన ప్రవచకారులు సనపల కరుణ్‌కుమార్, ముఖ్యఅతిధిగా పొందూరుకు చెందిన గీతానందస్వామి, అలాగే ప్రవచన కారులు ఇస్కాన్, కూర్మగ్రామంకు చెందిన త్రిభంగానందదాసు పాల్గొని భక్తులను ఉద్దేశించి మాట్లాడుతారని తెలిపారు. అలాగే మధ్యాహ్నం 12 గంటలకు సనపల రమణమ్మ-కరుణ్‌కుమార్ దంపతులచే నారాయణ సేవ (అన్నప్రసాదం) నిర్వహించటం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కమిటి సభ్యులు కోరారు.

పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు తప్పనిసరి : కలెక్టర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: జిల్లాలోని పరిశ్రమలు భద్రతా ప్రమాణాలు కచ్చితంగా అమలు చేయాలని కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం సాయంత్రం జరిగిన జిల్లా సంక్షోభ నిర్వహణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పారిశ్రామిక యూనిట్లలో రసాయన ప్రమాదాల నివారణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలన్నారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని స్పష్టం చేశారు. అమోనియా, క్లోరిన్, ఎల్పీజీ, బ్యుటెన్ వంటి మండే స్వభావం ఉన్న వాయువులను పెద్ద పరిమాణంలో వినియోగించే పరిశ్రమల్లో కట్టుదిట్టమైన భద్రత ప్రమాణాలు ఉండాలన్నారు. ఏటా మాక్ డ్రిల్ నిర్వహించాలని, విష వాయువులు వెలువడే పరిశ్రమల్లో ఎప్పటికప్పుడు భద్రతా ప్రమాణాలపై తనిఖీలు నిర్వహించాలన్నారు. ఇప్పటికే పూర్తి చేసిన తనిఖీల నివేదిక ఆధారంగా అన్ని పరిశ్రమలు మార్గదర్శకాలు పాటించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇటీవల కాలంలో విశాఖ జిల్లాల్లో పలు పరిశ్రమల్లో భద్రతా వైఫల్యాల కారణంగానే ప్రమాదాలు వాటిల్లాయని, అలాంటి వాటిని కట్టడి చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని వివరించారు. సమావేశంలో డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ బి.రాంబాబు, జాయింట్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జె.శివశంకర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. గణపతిరావు, జిల్లా అగ్ని మాపక శాఖ అధికారి మోహనరావు, జిల్లా సమాచార, పౌరసంబంధాల అధికారి కే.చెన్నకేశవరావు, సివిల్ డిఫెన్స్ ఆఫీసర్ కే. పద్మలత, డిప్యూటీ చీఫ్ కంట్రోలర్ ఆఫ్ ఎక్స్‌ప్లోజివ్స్ జె.సర్కార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కే.శ్రీధర్, పర్యావరణ శాఖ ఇంజనీర్ రామారావు నాయుడు, విపత్తుల నిర్వహణ డిపిఎం పి.రాము, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఉమా మహేశ్వరరావు, పబ్లిక్ హెల్త్ డిఈ ఎస్. సుధాకర్ మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ జి.వెంకటరావు, ఇంకా రెడ్డిస్ లాబొరేటరీస్, యునైటెడ్ బ్రేవరెస్, నాగార్జున అగ్రికెమ్, అరబిందో ఫార్మా, ఆంధ్రా ఆర్గానిక్, స్మార్ట్ కెమ్ టెక్నాలజీ, విశాఖ డెయిరీ, సరాఖ లాబ్ తదితర పరిశ్రమల ప్రతినిధులు హాజరయ్యారు.

బాబాయ్, అబ్బాయ్‌లు అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా.?

అచ్చెన్నాయుడు, రామ్మోహన్‌నాయుడులపై సవాల్ విసిరిన తిలక్

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : బాబాయ్, అబ్బాయ్‌లు జిల్లా అభివృద్ధి పై బహిరంగ చర్చకు సిద్ధామా అంటు రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ సవాల్ విసిరారు. శనివారం మండలం జర్జంగి గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు అన్నెపు రామారావు ఇంటివద్ద విలేకర్లు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ సిపి రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమరనాథ్, పశుసంవర్ధక శాఖా మంత్రి సీదిరి అప్పలరాజు, జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్‌లు మూలపేట పోర్ట్ పనులు పరిశీలన పర్యటనలో భాగంగా జగన్మోహన్‌రెడ్డి ఉత్తరాంధ్రలో చేసిన అనేక అభివృద్ధి కార్యక్ర మాలు, సంక్షేమంపై ప్రజలకు తెలియజేసే సందర్భంలో తెలుగుదేశం పార్టీ గడిచిన 40 సంవత్సరాలలో ఈ జిల్లాకు గానీ, ఈ ప్రాంతానికి కానీ ఏంచేసిందో చెప్పాలని నారా లోకేష్‌ని మంత్రి అప్పలరాజు అడిగితే శ్రీకాకుళం యంపీ రాంమోహన్ నాయుడు శుక్రవారం మాట్లాడుతూ నవరత్నాలు బోగస్ అని, మేనిఫెస్టోలో 85 శాతం అమలు చేయలేదని మాట్లాడడం అవివేకమన్నారు. ఈసందర్భంగా ఆయన యంపీ రామ్మోహన్ నాయుడుని ప్రశ్నిస్తూ మీరు యంపీగా ఎన్నికైన తర్వాత కేంద్ర నిధులు ఎంతమేరకు సద్వినియోగం చేసారో తెలిపాలన్నారు. గడిచిన 5 సంవత్సరాల పరిపాలనలో మీరు కేంద్రంలో బిజెపి పార్టీతో కలిసి పనిచేసినా కేంద్రం రాష్ట్రానికి కేటాయించిన ఇన్స్టిట్యూట్స్‌లో మన జిల్లాకి ఒక్కటీ కూడా తేలేకపోయారని, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేసిన మీ తండ్రి యర్రన్నాయుడు మన జిల్లాలో ఒక్కటైనా శాశ్వత మైన పని చేస్తే చెప్పాలని సవాల్ విసిరారు. కింజరాపు కుటుంబ రాజకీయ చరిత్రలో ఈ జిల్లాకు గానీ, టెక్కలి నియోజకవర్గానికి గానీ ప్రజామోదం పొందిన ఒక్క పనైనా చేస్తే తెలిపారన్నారు. మా వైయస్సార్ సిపి ప్రభుత్వంలో మేం చేసిన అభివృద్ధిని గర్వంగా చెప్పగలం, మీరు చేసిన అభివృద్ధిని చెప్పగలిగిన సత్తామీకుందాయని ప్రశ్నించారు. కింజరాపు కుటుంబం రాజకీయ జీవితం అంతా ప్రజా సేవకు, అభివృద్ధికి కాకుండా వేల కోట్ల ఆస్తులు సంపాదించుకోవడానికే నని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో కోటబొమ్మాళి మండల పరిషత్ అధ్యక్షులు రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యులు దుబ్బ వెంకటరమణారావు, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ హేమసుందరరాజు, సీనియర్ నాయకులు అన్నెపు రామారావు, పేడాడ వెంకటరావు, వైస్ యంపీపీ దుక్క రోజా రామక్రిష్ణ, విప్ బొద్దు అప్పన్న, మండల బూత్ కమిటీ ఇంచార్జ్ సింగుపురం వినోద్, భూషణ్ రెడ్డి, జీరు రామారావు, సర్పంచ్ ప్రతినిధులు బొమ్మాళి రాము, పంకు సింహాచలం, గుంట సోమేష్, పలువురు సర్పంచులు, ఎమ్పీటీసిలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఆడుదాం ఆంధ్ర

విశాలాంధ్ర-సంతబొమ్మాళి.. ఈ మండలం జగన్నాధపురం సచివాలయం పరిధిలో, పంచాయతీ సర్పంచ్ జోగి రాములమ్మ ఆధ్వర్యంలో శనివారం ఆటలు పోటీలు జరిగాయి. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వివిధ రకాల పోటీలను నిర్వహించారు. అలాగే వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, స్థానికులు ఉన్నారు.

హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-సంతబొమ్మాళి... ఈ మండల నౌపడ ప్రభుత్వ బాలురు వసతి గృహంలో చదువుతున్న 90 మంది విద్యార్థులకు, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేడాడ తిలక్ శనివారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల చదువులకు పేదరికం అడ్డు రాకూడదని దృఢసంకల్పంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని. విద్యారంగంలో వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టారని నాడు-నేడు పనులు ద్వారా పాఠశాల భవనాలు అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. హాస్టల్లో మెనూ వివరాలు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నందిగాం ఎంపీపీ నడుపూరి శ్రీరామ్మూర్తి, నౌపడ, భావనపాడు పంచాయితీల సర్పంచ్‌లు పిలక బృందా రవికుమార్ రెడ్డి, బుడ్డ మోహన్ రెడ్డి, వైస్ సర్పంచ్ రవికుమార్, ఎంపీటీసీ సుధాకర్, బావనపాడు సర్పంచ్ బి.మోహన్ రెడ్డి, వైసిపి నాయకులు, పీరుపల్లి రాజశేఖర్ చిన్ని జోగారావు, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం

- యువత క్రీడా నైపుణ్యం పట్ల ఆసక్తి చూపాలి
- ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఆడుదాం ఆంధ్ర పోటీలు క్రీడాకారులలో ఉన్న నైపుణ్యం వెలిక తీసేందుకు ఉపయుక్త కరంగా నిలుస్తుందని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. శనివారం మండలం కనుగులవలస గ్రామంలో పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. యువ త జీవితంలో చదువు, క్రీడలు రెండు కళ్ళ లాంటివని,అందుకనే రాష్ట్ర ప్రభుత్వం విద్య కు పెద్దపీట వేసి విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టినట్టుగానే, విద్యార్థుల్లో దాగున్న క్రీడా ప్రతిభను వెలికితీయడానికి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఆరోగ్య వంతమైన సమాజాన్ని తీర్చిదిద్దాలనే ముఖ్యమంత్రి ఆశయంతో గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు వివిధ విభాగాల్లో క్రీడలు నిర్వహించడం జరుగుతుందన్నా రు.15 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరూ ఈక్రీడల్లో పాల్గొన వచ్చునన్నారు. యువత కు మంచి అవకాశమని, జట్టుగా ఆడాలనే క్రీడా స్ఫూర్తి తర్వాతి జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లను ధీటుగా ఎదు ర్కోవడానికి ఉపయోగ పడుతుంద న్నారు. యువత ఆరోగ్యంగా, ఆనందంగా ఉండ టానికి, వారి ఫిట్నెస్‌ను పెంపొందించుకు నేందుకు రూపొం దించిన కార్యక్రమం ఆడు దాం ఆంధ్ర ముఖ్య ఉద్దేశం అన్నారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా లభించిన స్ఫూ ర్తితో యువత కు క్రీడల పట్ల ఆసక్తిని పెంచా లనే ఉద్దేశంతో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్ స్థానిక నాయకులు డిసిసిబి డైరక్టర్ బొడ్డేపల్లి నారాయణ రావు, స్థానిక ఎంపీటీసీ పొన్నాడ కృష్ణారావు, గురుగుబెల్లి నీలారావు తదితర వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

వినియోగదారుల రక్షణ చట్టంపై అవగాహన

విశాలాంధ్ర-పలాస : వినియోగదారుల జాతీయ దినోత్సవం పురస్కరించుకొని పలాస మహాత్మ జ్యోతి బాపూలే బాలికల పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. శనివారం ఆశ్రా కార్యదర్శి న్యాయవాది అనిల్‌రాజ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆశ్రా అధ్యక్షులు డాక్టర్ గంజి ఎజ్రా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల హక్కులు- పరిరక్షణ హక్కులు, బాధ్యతలు గురించి తెలిపారు. వినియోగదారుల రక్షణ చట్టం 2019తో సత్వర న్యాయం పొందవచ్చునని, విద్యార్థి దశ నుండే అవగాహన ఉండే స్వచ్ఛమైన ఆర్థిక సమాజం ఏర్పాటు జరుగుతుందని చెప్పారు. అలాగే న్యాయవాది అనిల్‌రాజ్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే అవగాహన పెంచుకొని ప్రశ్నించే తత్వం అలవాటు చేసుకోవాలన్నారు. ఈ సదస్సులో భాగస్వామ్యమైన పాఠశాల యాజమాన్యం స్వప్న, స్వాతి, ప్రమీల, రేవతీలను అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఆశ్రా కార్యనిర్వాక సభ్యులు కట్టా పార్థిసారధి, లఖినాన రవికుమార్‌లు పాల్గొన్నారు.

కౌన్సిల్‌లో ప్రశ్నల వర్షం

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సాధరణ సమావేశాన్ని కమీషనర్ ఎన్.రమేష్ సమన్వయంతో ఛైయిర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. అజెండా అంశాలపై చర్చించి ఆమోదించిన సభ్యులు గత సమావేశపు చర్చలో పేర్కొన్న అంశాలను ప్రస్తావిస్తూ ప్రశ్నల వర్షాన్ని కురింపించారు. జగనన్న సురక్ష కార్యక్రమం కోసం సచివాలయాలవారీగా ప్రభుత్వం నిధులు కేటాయించినప్పటికీ మరో మూడు సచివాలయాలకు జమ కానందున జనరల్ నిధుల నుండి కేటాయించడంపై విపక్ష సభ్యులు విస్మయాన్ని వ్యక్తం చేసారు. 4, 7, 8 వార్డులకు సంబంధించి గతంలో రూ॥ 2,50,000/-లతో ప్రతిపాదించిన సి.సి డ్రెయిన్ స్థానంలో సి.సి రోడ్డు నిర్మాణానికి ఆమోదించారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో మార్కెట్ ఆశీళ్ళ గజెట్ ప్రకటనకు ఆమోదించారు. కొఠారి బంద ఆక్రమణలపై చర్యలు తీసుకుంటామని ప్రకటించి నెలరోజులైనా ఏవిధమైన చర్యలు తీసుకోకపోవడానికి కారణాలు వివరించాలని విపక్ష 11వ వార్డు కౌన్సిలర్ ఆశి లీలారాణి డిమాండ్ చేసారు. వార్డుల్లో దోమల బెడద ఎక్కువగా ఉంటూన్నా సరిగ్గా ఫాగింగ్, క్లీనింగ్, స్ప్రే చేయట్లేదని పలువురు కౌన్సిలర్లు ప్రశ్నించారు. కోతులను పట్టించడానికి కౌన్సిల్ నిధులు ఆమోదిస్తే సదరు పనిని సగంలోనే ఆపేసారని వైస్ ఛైయిర్‌పర్సన్ లాభాల స్వర్ణమణి ఆవేదన వ్యక్తం చేసారు. మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ విషయంలో ఆమె పట్టుబట్టారు. స్టాండింగ్ కౌన్సిల్‌గా వ్యవహరిస్తున్న న్యాయవాది పరిమితి ముగియడంతో కొత్తగా ధరఖాస్తులు ఆహ్వానించి సెలవు దినాన్ని చివరి గడువు దినంగా పేర్కొన్నారని, అలాంటప్పుడు మరునాడు వచ్చిన ధరఖాస్తులు ఎవ్వరి ప్రయోజనాల కోసం తిరస్కరించారని నిలదీసారు. తిరస్కరించిన విషయం కూడా బార్ అసోసియేషన్‌కు తెలియజేకుండా ఇతర మార్గాల్లో వ్యవహరించడం సబబు కాదని ఎద్దేవా చేసారు. రోడ్లపై ఆవులు, కోతులతో ప్రజలు విసుగ చెందుతున్నారని శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని పలువురు కౌన్సిలర్లు సూచించారు. 1,2వార్డులకు వెంటాడుతున్న త్రాగునీటి సమస్య ఎప్పటికి పరిష్కారమౌతుందని 1వ వార్డు కౌన్సిలర్ సుగ్గు ప్రేమ్‌కుమార్ అన్నారు. పేదలకు ఇళ్ళ స్థలాలు కేటాయించి, ఇంతవరకూ పట్టాలు ఇవ్వకుండా తాత్సారం ఎందుకు జరుగుతుందని, పేదలు ఇళ్ళు ఎలా నిర్మించుకుంటారని 7వ వార్డు కౌన్సిలర్ మధుమూర్తి అన్నారు.

సమగ్ర శిక్షలో పనిచేస్తున్నవారిని రెగ్యులర్ చేయాలి : పేడాడ

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: రాష్ట్ర సమగ్ర శిక్షలో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని, శ్రీకాకుళం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ పేడాడ పరమేశ్వరం డిమాండ్ చేశారు. స్థానిక కలెక్టరేట్ ఎదుట సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ మరియు ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ వారు నిర్వ హిస్తున్న దీక్ష శిబిరాన్ని ఆయన ఆయన సందర్శించి వారిని ఉద్దేశించి ప్రసంగించారు. కాంట్రాక్టు ఉద్యోగులందరికీ అధికారంలోకి వచ్చిన వెంటనే క్రమబద్ధీకరిస్తామన్నారు. నేటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నాలుగున్నర సంవత్సరాలు వేచి చూసిన సమగ్ర శిక్ష ఉద్యోగులు నేడు ఆ మాటను గుర్తు చేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అందరు ఉద్యోగుల వలె వీరికి కూడా సమాన పనికి సమాన వేతనం సూత్రాన్ని అమలు చేయాలని ఉద్యోగాలు ఉద్యోగస్తులకు ఇచ్చే అన్ని హామీలను అన్ని సదుపాయాలని సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులకు కల్పించాలని ఆయన కోరారు. సర్వ శిక్ష కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చేస్తున్న సమ్మెకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతునిస్తుందని వారి పోరాటాలలో చేయి కలిపి ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. అతి త్వరలో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో విడుదల కాన ఉందని రాష్ట్రంలో ఉద్యోగస్తుల సమస్యల పరిష్కారానికి తమ మేనిఫెస్టోలో తగిన ప్రాధాన్యత ఉంటుందని ఆయన ఈ సందర్భంగా సమ చేస్తున్న ఉద్యోగులకు హామీ ఇచ్చారు. రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఇటీవల ఢిల్లీలో జరిగిన సమావేశంలో రాష్ట్ర పరిస్థితిని కాంగ్రెస్ పెద్దలకు వివరించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఉద్యోగులు అదేవిధంగా మున్సిపల్ కార్మికులు వీధిన పడితే వారిని చర్చల ద్వారా విధుల్లోకి పంపించాల్సిన ప్రభుత్వం వారిపై ఒత్తిడి తీసుకొచ్చే ప్రయత్నం చేయటం ప్రజాస్వామ్య వాదులు సహించరన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు బొడ్డేపల్లి సత్యవతి అన్నారు. ప్రజలు రాబోయే ఎన్నికల్లో ఈ విషయం గుర్తుంచుకోవాలని ఆమె హితోపలికారు. దీక్షా శిబిరాన్ని సందర్శించిన కాంగ్రెస్ బృందంలో బీసీసీ ప్రధాన కార్యదర్శి అన్నాజీ రావు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రెల్ల సురేష్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కె వి ఎల్ ఎస్ ఈశ్వరి, శ్రీకాకుళం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గోవింద మల్లిబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి నరసింహ మూర్తి, కూరాకుల వెంకటరావు, రమణ, బసవ షణ్ముఖరావు తదితరులు ఉన్నారు.

జనవరి 1 స్పందన రద్దు : డిఆర్‌ఓ

విశాలాంధ్ర-శ్రీకాకుళం: ప్రతీ సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న వినతుల స్వీకరణ (స్పందన) కార్యక్రమం తేది 01-01-2024న (నూతన సంవత్సరం) హ్యాపీ న్యూఇయర్ సందర్భంగా స్పందన కార్యక్రమము నిర్వహించబడదని డిఆర్ఓ, ఎం గణపతి రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సమన్వయంతో సరిహద్దు నేరాలను అరికటదాం : జిల్లా ఎస్పీ

- బరంపుర్, గజపతి జిల్లాల ఎస్పీలతో సమీక్ష సమావేశం

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: అంతరాష్ట్ర సరిహద్దు లైన శ్రీకాకుళం, గంజాం, గణపతి జిల్లాల పోలీసు అధికారులు సమన్వయంతో సమిష్టిగా సరిహద్దులో జరగుతున్న నేరాలను అరకట్టేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక కోరారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో బరంపుర్ ఎస్పీ శరవణ వివేక్ ఎం, గజపతి జిల్లా ఎస్పీ స్వాతి ఎస్ కుమారిలతో శ్రీకాకుళం జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక అంతరాష్ట్ర సమన్వయ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గంజాం ఎస్పీ శరవణ వివేక్ ఎం వర్చువల్ విధానం ద్వార బరంపుర్ నుంచి పాల్గొన్నారు. ఇందులో భాగంగా పెండింగ్ ఎన్.బి.డబ్ల్యు,రైడ్స్, పాత నేరస్థులు, చెక్ పోస్టు, అక్రమ మద్యం, మెడికో లీగల్ కేసులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ రాధిక మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా సుమారుగా 115 కిలోమటర్లు సరిహద్దును గణపతి, గంజాం జిల్లాలతో కలిగి ఉందని, 8 పోలీసు స్టేషన్లు, 6 సెబ్ పోలీస్ స్టేషన్లు సరిహద్దులో జరగుతున్న నేరాలు పటిష్ట చర్యలు తీసుకుంటాన్నామని తెలిపారు. సరిహద్దు ప్రాంతంలో 53 గ్రామాల్లో నాటుసారా తయారీ, విక్రయాలు జరగుతుండడం గుర్తించామని, ఆయా గ్రామాల్లో సంయుక్తంగా రైడ్స్ నిర్వహించి నాటుసారా తయారీ, విక్రయాలను పూర్తీ స్థాయిలో నిర్మూలించేందేకు సహకరించాలని ఎస్పీ కోరారు. మూడు జిల్లాల సరిహద్దులలో ఏటువంటి అక్రమ రవాణా, నేరాలు, దొంగతనాలు జరగకుండా సమన్వయంతో సమిష్టిగా పనిచేసి నేర రహిత జిల్లాలుగా తీర్చిదిద్దేందుకు సహకరించుకుందామని ఎస్పీ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ బి జెడి ఎస్.మణికంఠ, ఎడిషన్ ఎస్పి విఠలేశ్వర రావు, డిఎస్పీలు డి. బాలచంద్ర, నాగేశ్వర రెడ్డి, కె. బాలరాజు, సిఐలు ఈశ్వర్ ప్రసాద్, శంకర్ రావు, వినోద్ బాబు, వేణు గోపాల్, గజపతి జిల్లా డీఎస్పీ మధబనంద నాయక్, ఇన్స్పెక్టర్స్ ప్రసన్న భూపతి, గోవింద్, రీన రాణి, పలువురు ఎస్ఐ లు పాల్గొన్నారు.

దామోదర్ ఆత్మహత్యపై సమగ్ర దర్యాప్తు నిర్వహించాలి : పేడాడ

విశాలాంధ్ర-లావేరు/రణస్థలం: లావేరు మండలం సాక్షి రిపోర్టర్ దామోదర్ ఆత్మహత్యపై సమగ్ర దర్యాప్తు జరపాలని, తక్షణం తక్షణం ఆ కుటుంబానికి 50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని శ్రీకాకుళం డిసిసి అధ్యక్షులు డాక్టర్ పేడాడ పరమేశ్వరరావు డిమాండ్ చేశారు. శ్రీకాకుళం జిల్లా, లావేరు మండలం కేశవరాయపురం గ్రామంలో మృతుని కుటుంబాన్ని డిసిసి అధ్యక్షునితో సహా జిల్లా కాంగ్రెస్ పార్టీ బృందం పరామర్శించి వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. దామోదర్ తీవ్రమైన మానసిక ఒత్తిడి వల్లనే ఆత్మహత్య చేసుకున్నారని ఆయన కుటుంబాన్ని ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యతగా గుర్తించాలని ఆయన స్పష్టం చేశారు. దామోదర్ భార్య సుజాతమ్మ, తల్లి సుధమ్మ, సోదరుడు శ్రీనివాస్ బాబు, కుమారుడు కుమార్తె సునీల్, వర్షిని మరియు గ్రామస్తులతో డిసీసీ బృందం సభ్యులు మాట్లాడారు. స్థానిక శాసనసభ్యులు గొర్లె కిరణ్ కుమార్, ఆయన అనుచర వర్గం ఒత్తిడి వల్లే దామోదర్ మరణించాడని స్పష్టం చేస్తున్నారని కనుక, ఈ విషయమై సమగ్ర దర్యాప్తుకు తాము డిమాండ్ చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ విషయంలో జర్నలిస్టు సంఘాల్ని ఇతర ప్రజా సంఘాల్ని, కలుపుకొని ఉద్యమం చేపడతామన్నారు. మృతునిపై అనవసరమైన, నిరాధారమైన వదంతుల్ని గ్రామంలో లేవదీస్తూ ,ఆయన చేసిన పనులకు బిల్లులు జరగకుండా అడ్డుపడుతూ, అడుగడుగునా ఆటంకాలు కల్పించడంతో గత ఆరు నెలలుగా దామోదర్ మానసిక ఒత్తిడిని భరిస్తున్నట్టు భార్య కుటుంబ సభ్యులు స్పష్టం చేశారన్నారు. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తుకు ఆదేశించాలని, జిల్లాకు చెందిన మంత్రులు, రాష్ట్ర ముఖ్యమంత్రి కల్పించుకోవాలని డాక్టర్ పేడాడ డిమాండ్ చేశారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి సనపల అన్నాజీ రావు, కాంగ్రెస్ పార్టీ ఎచ్చెర్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు కొత్తకోట సింహాద్రి నాయుడు, కొత్తకోట లక్ష్మి, దన్నాన భోగినాయుడు, వెంకట్ నాయుడు తదితర కాంగ్రెస్ నాయకులు కుటుంబాన్ని పరామర్శించిన వారిలో ఉన్నారు.

నవరత్నాలు పేరుతో మోసం

విశాలాంధ్ర-సారవకోట/జలుమూరు : జగన్‌మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ ఏ ఒక్కటి కూడా అమలు చేయకుండా ప్రజలను అన్ని విధాలుగా మోసం చేశాడని నరసన్నపేట ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఆరోపించారు. సారవకోట మండలం, అడ్డవనస పార్టీ కార్యాలయంలో రమణమూర్తి అధ్యక్షుతన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రమణమూర్తి మాట్లాడుతూ పాదయాత్రలు చేసి, ప్రజలకు మాయమాటలు చెప్పి 730 పైగా హామీలు ఇచ్చిన జగన్ మోహన్ రెడ్డి, ప్రభుత్వం ఏర్పడి నాలుగున్నర సంవత్సరాలు అయినప్పటికీ నేటికీ 730కి ఇచ్చిన హామీలలో అమలు చేసింది కేవలం 109 అంటే 15శాతం మేరకు హామీలు అమలు చేశారని, సుమారు 85శాతం వరకు నవరత్నాలు హామీలు గాలికి వదిలేశారని అన్నారు. నవరత్నాలు మేనిఫెస్టో హామీలలో 199 హామీలకు గాను కేవలం 17 హామీలు మాత్రమే చేసి పాక్షిక హామీలు 43 వరకు ప్రజలకు చూపిస్తూ మోసం చేశారని, పాదయాత్ర చేసినప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన హామీలలో 51 హామీలకు గాను కేవలం 6 మాత్రమే ఆచరణలోకి తెచ్చి ప్రజలకు మోసం చేశారన్నారు. నవరత్నాలు పేరుతో మోసం చేసి మభ్య పెట్టారని ఇవన్నీ కూడా ప్రజలు గమనించి రానున్న ఎన్నికలలో వైస్సార్సీపీ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ, క్లస్టర్ ఇన్‌చార్జ్ సురవరపు తిరుపతిరావు, సీనియర్ నాయకులు బైరి భాస్కరరావు, బగ్గు గోవిందరావు, పట్ట ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఇసై నాగరాజు, చల్ల ఆనంద్, తాడేలా బీమా రావు, తెలుగు యువత అధ్యక్షులు, దువ్వారి జయరాం, పిల్ల నందకిశోర్, శిమ్మ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కళావేదిక ప్రారంభం

విశాలాంధ్ర-సోంపేట : ఈ మండలం ఉప్పలాం పంచాయతీ నడుమూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన కళావేదికను ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు ముఖ్యఅతిథిగా హాజరై శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నడూ లేని విధంగా ప్రత్యేక శ్రద్ధ చూపడం హర్షణీయమని అన్నారు. కార్పొరేట్‌కు ధీటుగా పాఠశాలలను అభివృద్ధి చేయడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బట్టి మాధవరావు, మైలపల్లి నూకరాజు, మద్దు సిసింద్రి, సూరాడ కామరాజు, సూరాడ పాపారావు, హెచ్ఎం తదితరులు పాల్గొన్నారు.